

అవార్డు అందుకుంటున్న సింగరాజుపల్లి సర్పంచ్ మల్లేశ్

## హరితహారంలో సింగరాజుపల్లికి అవార్డు

దేవరుప్పుల, జూన్ 19 : మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి హరితోత్సవంలో రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. హరితహారంలో రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలవడంతో ఉత్తమ అవార్డును అందుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సోమవారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, హోం మంత్రి మహమూద్ అలీ, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి నుంచి సింగరాజుపల్లి సర్పంచ్ గోపాల్‌దాస్ మల్లేశ్, పంచాయతీ కార్యదర్శి సంపత్‌కు ఉత్తమ హరితహారం గ్రామం అవార్డులతో కూడిన ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును సింగరాజుపల్లి గ్రామం అందుకుంది. తాజాగా హరితహారం అవార్డు పొందడంపై గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో సురేశ్‌కుమార్, వైస్‌ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

## మృతుడి కుటుంబానికి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల, జూన్ 19 : మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు పొడిశెట్టి వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వీరస్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ చైర్మన్ పేరం రాము, టీఎస్ ఈజీఎస్ సభ్యుడు అందె యాకయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి, కో ఆప్షన్ నజీర్, మసురం వెంకటనారాయణ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాజయ్య పర్యటన

లింగాలఘనపురం, జూన్ 19 : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మంగళవారం మండలంలో పర్యటిస్తారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రగతినివేదన కార్యక్రమంలో భాగంగా రామచంద్రగూడెం, జీడికల్, గుమ్మడవెల్లి, బండ్లగూడెం, లింగాలఘనపురం, నెల్లుట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తారని పేర్కొన్నారు. నెల్లుట్లలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు ఉంటాయన్నారు. నెల్లుట్లలో దళితవాడల్లో బుధవారం ఉదయం ఎమ్మెల్యే పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, నాయకులు శ్రీహరి, విష్ణు పాల్గొన్నారు.

## ఆలయ భూములను పరిరక్షించాలి

తరిగొప్పుల, జూన్ 19 : మండల కేంద్రంలోని భక్త మార్కండేయ స్వామి ఆలయ భూములను పరిరక్షించాలని పద్మశాలి సంఘం సభ్యులు అధికారులను కోరారు. ఈ మేరకు తహసీల్దార్ హరిప్రసాద్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వే నంబర్ 6లో 23 గుంటల భూమిని కృష్ణమరాజు కాంతారావు, వెంకటనర్సిహరావు, వేదాంతరావు, జక్కారావు గతంలో పద్మశాలి కుల పెద్దల సమక్షంలో మార్కండేయ స్వామి ఆలయానికి ఇచ్చారని తెలిపారు. ఈ స్థలాన్ని కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాదారుల నుంచి భూమిని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు మచ్చ యాదగిరి, భిక్షపతి, శ్రీనివాస్, సత్తయ్య, వెంకటేశ్, రవి, రామచంద్రం, సత్తయ్య, రాజు, యాదగిరి, లింగం, శివకుమార్ పాల్గొన్నారు.

# అటవీ విస్తీర్ణాన్ని పెంచాలి

- ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
- పర్యావరణాన్ని పరిరక్షించాలి
- హరితవనాలు ఏర్పాటు చేయాలి
- హరితోత్సవంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ఆటవీ సంపదను పెంచి భావితరాలకు పచ్చదనంతో కూడిన హరిత తెలంగాణను అందించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మున్సిపల్, ఆటవీశాఖలు సంయుక్తంగా సోమవారం మండలంలోని వడ్లకొండరోడ్డులోని పాత ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అదనపు కలెక్టర్ రాహుల్‌సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునతో కలిసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మొక్కలు నాటారు. మొక్కకు రక్షణగా పైసా ఖర్చు లేకుండా పట్నం తుమ్మ రెమ్మలతో కవచంలా ఎలా వాడాలో స్వయంగా ఎమ్మెల్యే డెమో చూపించారు. ముత్తిరెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఒకప్పుడు ఆడవులు అంతరించిపోయి ఎడారిగా మారిన పల్లె ప్రాంతాలు తొమ్మిదేళ్లలో హరితహారంలో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా ఎదిగి పచ్చదనం ఇస్తున్నాయన్నారు. పర్యావరణంలో మార్పులు జరిగి వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. అయితే రైతులు వరి కోసిన తర్వాత గడ్డి కాల్చివేయడం వల్ల పొలం గట్లపై నాటిన హరితహారం, ఎవెన్యూ ప్లాంటేషన్ చెట్లు, మొక్కలు కాలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి చైతన్యపర్చాలని కోరారు. పల్లెలు, పట్టణాల్లో సీఎం కేసీఆర్ హరితహారంలో మొక్కలు పెంచుతుంటే కొందరు కాల్చడం వల్ల నష్టం వాటిల్లుతుందన్నారు. రూపాయి ఖర్చులేకుండా గ్రామాల్లో ఉచితంగా లభించే సర్కారు తుమ్మ నుంచి మూడు రెమ్మలను కట్టడం వల్ల మొక్కకు రక్షణగా ఉంటుందని ముత్తిరెడ్డి చెప్పారు. తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు బాగున్నాయని కేంద్రం నుంచి వచ్చిన అధికారులు, మంత్రులు ప్రశంసిస్తున్నారు తప్ప అభివృద్ధికి నిధులు ఇవ్వడంలేదని ఆరోపించారు. దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మెజార్టీ రాష్ట్రాలు కోరుకుంటున్నాయని తెలిపారు. అందుకే టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్ పార్టీగా విస్తరించి యావత్తు దేశం పర్యటించేందుకు కేసీఆర్ బయలుదేరారని అన్నారు. నదులకే నడక నేర్పి..దిగువనకు పారే గోదావరిని ఎదురు మళ్లించి కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అన్నారు..మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలకభూమిక పోషించడం సహా భావి ప్రధానిగా ఢిల్లీ కోటపై జెండా ఎగురవేస్తారని ముత్తిరెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉండేదని, నేడు ఆ రాష్ట్రాన్ని మించి తెలంగాణలో పంటల సాగు పెరిగి, ఉత్పత్తి శాతం పెరిగిందన్నారు. పట్నాల నుంచి ప్రశాంతత కోసం పల్లెలకు వస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నదని, ఈ ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బొట్ల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు బొల్లం శారదస్వామి తదితరులు పాల్గొన్నారు.



జనగామలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

### దేవరుప్పులలో..

దేవరుప్పుల : పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపారని సర్పంచ్ ఈదునూరి రమాదేవి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో హరితోత్సవం నిర్వహించి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్యలు తీరాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల హెచ్‌ఎం అంబటి అంజయ్య, ఏఈవో సాగర్, ఎంపీటీసీ తోటకూరి రేణుక, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ, జోగు సోమనర్సయ్య, తోటకూరి కిష్టయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్న, కారోబార్ వెంకట్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు సులోచన, శోభ, అంజమ్మ, ఆశ కార్యకర్తలు జ్యోతి, పుష్ప, ప్రవీణ్ పాల్గొన్నారు.

### జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని అన్ని గ్రామాల్లో హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. కూనూరు, తమ్మడపల్లి(ఐ), సాగరంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఇల్లందుల కుమార్, గాదెపాక అనితాసుధాకర్‌బాబు, గాదె ప్రవీణ్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పల్లెలు పచ్చగా ఉండాలనే ధ్యేయంతో సీఎం కేసీఆర్ హరితహారం చేపట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు కోరారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు రాజేశ్వర్‌రావు, రాజు, కనుకరాజు పాల్గొన్నారు.



దేవరుప్పులలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు



కూనూరులో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు

# సోమేశ్వరాలయంలో భక్తుల పూజలు

పాలకుర్తి, జూన్ 19 : మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరిక్షేత్రానికి సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఆలయంలోని శివలింగానికి విభూతి, మారేడు దళాలు, పంచామృతులు, పుష్పాలు, పండ్లలతో పూజలు చేసి అర్చనలు చేశారు. అనంతరం పక్కనే ఉన్న లక్ష్మీనరసింహస్వామికి పూజలు నిర్వహించారు. కొండ దిగువ ఉన్న శ్రీచండికా అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించారు.

### మొక్కలు నాటిన ఆలయ చైర్మన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమేశ్వరాలయ ప్రాంగణంలో దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, ఈవోలక్ష్మీప్రసన్న జమ్మి, తులసి మొక్కలను నాటారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని వారు కోరారు.



సోమేశ్వరాలయంలో మొక్కలు నాటుతున్న రామచంద్రయ్యశర్మ

# మున్నూరుకాపులను ఆర్థికంగా ఆదుకోవాలని వినతి

జనగామ, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : తెలంగాణలో 40 లక్షలకు పైగా జనాభా ఉండి అత్యధికులు ఆర్థికంగా వెనుకబడిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కులస్తులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏవోకు వారు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో మున్నూరుకాపు విద్యార్థులకు హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఎకరం స్థలం, రూ.2 కోట్ల చొప్పున ఇవ్వాలని కోరారు. కోకాపేటలో కేటాయించిన ఐదెకరాల స్థలంలో భవన నిర్మాణానికి మరిన్ని నిధులు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నల్గొండ మహేందర్, గుజ్జుల నారాయణ, పంతులు ప్రభాకర్ రావు, కొంతం శ్రీనివాస్, ఆకునూరి వెంకన్న, కందుల చంద్రమౌళి, గుండ నర్సింగరావు, సుంకరనేని కోటి, దుబ్బాక శ్రీనివాస్, గాదె వెంకటేశ్, బత్తుల ఉపేందర్, కడారి వెంకన్న, అప్పల చిరంజీవి, పద్మ శంకర్, బాణాల వెంకటేశ్వర్లు, గాదె ఉమాకర్, తోటకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న రామచంద్రయ్య

## 'ఎస్సీ కార్పొరేషన్' చెక్కుల అందజేత

తొర్రూరు, జూన్ 19: ఎస్సీల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు మున్సిపాలిటీ కార్యాలయం లో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభు త్వం ఎస్సీల అభ్యున్నతి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. పేద రైతుల వ్యవసాయ భూములు అభివృద్ధి, మైనర్ ఇరిగేషన్ విద్యుత్ లైన్ల కనెక్షన్ల ఏర్పాటుకు కార్పొరేషన్ ద్వారా నేరుగా రుణాలు పొందవచ్చన్నారు. బ్యాంకుల సహకారంతో ట్రాక్టర్లు, సరుకు రవాణా కోసం వాహనాలు, క్యాబ్‌లు, ఆటోలు, మినీ డైరీ కింద గేదెలు, ఆ వులు కొనుగోలుకు కార్పొరేషన్ నుంచి రుణాలు మంజూరు అవుతాయన్నారు.